www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -256 శనివారం 30 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఫార్మా భూసేకరణ ఉపసంహరణ

- ఫార్మా కంపెనీ నెలకొల్పాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న ప్రభుత్వం
- హకీంపేట,పోలేపల్లి ఫార్మా విలేజీలపైనావెనకడుగు
- ఇండస్ట్రియల్ కారిడార్‌పేరిట భూసేకరణకు త్వరలో మరోనోటిఫికేషన్ ఇవ్వనున్న సర్కార్
- ప్రతిపాదిత కారిడార్‌లలో కాలుష్యరహిత టెక్స్‌టైల్ పరిశ్రమలకు ప్రాధాన్యం



హైదరాబాద్, నవంబర్ 29 ప్రజావినికిడి,: ఫార్మా పరిశ్రమల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లగచర్లతో పాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల కోసం 1,358 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఫార్మా విలేజీ బదులుగా మల్టీపర్పస్ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టింది. అందులో భాగంగా భూసేకరణను ఉపసంహరించు కుంది. ఈ మేరకు లగచర్ల గ్రామంలో భూసేకరణను ఉపసంహరించుకుంటున్నట్లు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్లలో ఫార్మా విలేజ్‌ల కోసం ఆగష్టు 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు, స్థానికులు ఆందోళన చేయగా వారికి ప్రతిపక్షాలు సైతం మద్దతు తెలిపాయి. జరిగిన పరిణామాల దృష్ట్యా ఫార్మా ఇండస్ట్రీ నిమిత్తం భూసేకరణ కోసం ఇచ్చిన నోటి ఫికేషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. మిగతాది 2లో...



# మరోసారి పోరుబాట

- తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్
- పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట
- రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం : మాజీ మంత్రి కేటీఆర్

కరీంనగర్ నవంబర్ 29 ప్రజావినికిడి,: తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు.

మిగతాది 2లో...




2లో.

# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

సిద్ధిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు
కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది
: ఎర్రబెల్లి దయాకర్‌రావు

# ముులుగు జిల్లాలో మరో కొత్త మండలం

మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన కల




2లో.

# పెరిగిన చలి తీవ్రత

## న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు

హైదరాబాద్, నవంబర్ 29 ప్రజావినికిడి,: రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. మిగతాది 2లో...





# రైతన్నలకు నేడు సిఎం వరాలు

- 153లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడితో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ
- ఆల్ టైమ్ హై రికార్డు రైతుపండుగ స్టాళ్లను పరిశీలించిన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్
- రైతు బంధు కంటే బోనస్సే బాగుందంటున్న రైతులు :మంత్రి తుమ్మల
- నేటి సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

# ఫ్యూయల్ ఇథనాల్‌కు మాత్రమే కేంద్రం అనుమతి



- దిలావర్‌పూర్ కంపెనీకి అనుమతులపై పూర్తి వివరాలు బయటపెట్టిన తెలంగాణ ప్రభుత్వం
- ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్, ఫ్యూయల్ ఇథనాల్ సాకుతో అనుమతులు ఇచ్చినట్లు వెల్లడి

హైదరాబాద్,నవంబర్ 29 ప్రజావినికిడి,: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ లోని ఇథనాల్ కంపెనీకి సంబంధించిన వివరాలను తెలంగాణ ప్రభుత్వం బయటపెట్టింది. ఇక్కడ ఇథనాల్ కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే అనుమతులు ఇచ్చినట్లు వెల్లడించింది. ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించింది. ఇక్కడ పర్యావరణ అనుమతులను కూడా గత ప్రభుత్వం ఉల్లంఘించినట్లు తెలిపింది. ఇక్కడ ఫ్యూయల్ ఇథనాల్‌కు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేర్కొంది. మిగతాది 2లో...

# గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ సంచలన ఆరోపణలు
- గతంలో గురుకులాల కార్యదర్శిగా పని చేశారన్న కొండా సురేఖ
- ఏదో తప్పు చేసినందువల్లే పదేపదే జైలుకు పోతానని కేటీఆర్ అంటున్నాడని వ్యాఖ్య



హైదరాబాద్,నవంబర్ 29 ప్రజావినికిడి,: బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. మిగతా 2లో...

# ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు ఇకపై 5 శాతం ఐఆర్

- ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మధ్యంతర భృతి
- తాజాగా ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,నవంబర్ 29 ప్రజావినికిడి,: తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐఆర్ పెంచుతూ జీవో జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, యూనివర్సిటీల నాన్ టీచింగ్ స్టాఫ్, సహకార సొసైటీల ఉద్యోగులు, ఆయా సంస్థల పెన్షనర్లు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా మధ్యంతర భృతి అందుకోనున్నారు. మూల వేతనం (బేసిక్ పే)పై 5 శాతం ఐఆర్



పెంచుతున్నట్టు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వం గతేడాది అక్టోబరులో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఐఆర్ పెంచింది. తమకు కూడా పెంచాలన్న వివిధ వర్గాల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రేవంత్ సర్కారు... ఆ మేరకు జీవో జారీ చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

హైదరాబాద్,నవంబర్ 29 ప్రజావినికిడి,:
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుగుతోంది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరుగుతున్నాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు.

### కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది : ఎర్రబెల్లి దయాకర్‌రావు

కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.

# మరోసారి పోరుబాట


(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# రితేశ్వరి ఆత్మహత్య కేసును కొట్టేసిన గుంటూరు జిల్లా కోర్టు

## 2015లో వరంగల్‌కు చెందిన రితేశ్వరి ఆత్మహత్య

## న్యాయం కోసం తొమ్మిదేళ్లుగా పోరాటం



అమరావతి,నవంబర్ 29 ప్రజావినికిడి,:
వరంగల్ జిల్లాకు చెందిన రితేశ్వరి ఆత్మహత్య కేసును గుంటూరు జిల్లా కోర్టు కొట్టివేసింది. ర్యాగింగ్, వేధింపుల ఆరోపణలతో 2015లో రితేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో న్యాయం కోసం ఆమె తల్లిదండ్రులు తొమ్మిదేళ్లుగా పోరాడుతున్నారు. రితేశ్వరి తల్లిదండ్రులు ప్రస్తుతం రాజమహేంద్రవరంలో ఉంటున్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ విద్యార్థిని రితేశ్వరి ఆత్మహత్య కేసులో కోర్టు ఈ రోజు తీర్పును వెలువరించింది. ప్రాసిక్యూషన్ నేరం నిరూపించలేకపోయిందని చెబుతూ కోర్టు కేసును కొట్టివేసింది.ర్యాగింగ్, వేధింపుల కారణంగా 2015లో రితేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. తాను ర్యాగింగ్ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె సూసైడ్ నోట్ రాసింది. పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. గుంటూరు కోర్టులో ఈ కేసు తొమ్మిదేళ్ల పాటు విచారణ జరిగింది. ఈరోజు కోర్టు తీర్పు వెలువరించింది.

# ఫార్మా భూసేకరణ ఉపసంహరణ

(మొదటి పేజీ తరువాయి)

ఫార్మా విలేజీల కోసం లగచర్లలో 632 ఎకరాలు, హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల ఏర్పాటు కోసం జూన్ 7వ తేదీన టిజిఐఐసీ 1,358 ఎకరాల భూసేకరణకు ప్రతిపాదనలు ఇచ్చింది. టిజిఐఐసీ ప్రతిపాదనల మేరకు పట్టా, అసైన్డ్ భూములను సేకరించేందుకు తాండూరు ఆర్డీఓను జూన్ 28వ తేదీన భూసేకరణ అధికారిగా వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా నియమించారు. పోలేపల్లిలో 71 ఎకరాలు, లగచర్లలో 632 ఎకరాల భూసేకరణకు జూలై, ఆగష్టులో అనుమతిచ్చారు.లగచర్లలో ఫార్మాసిటీ భూసేకరణ నోటిఫికేషన్ ను రద్దు చేసిన ప్రభుత్వం అక్కడే కొత్తగా ఇండస్ట్రీయల్ కారిడార్ భూసేకరణకు ప్రభుత్వం నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఫార్మా కాకుండా వేరే కంపెనీలు అయితే స్వచ్ఛందంగా భూములు ఇస్తామని స్థానికులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన నేపథ్యంలో అక్కడ భారీ ఎత్తున ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. ఇందుకు అవసరమైన కొత్త నోటిఫికేషన్‌ను త్వరలో విడుదల చేయబోతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొత్తగా ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రీయల్ పార్క్‌లో టెక్స్ టైల్ కంపెనీలకు ప్రాధాన్యత ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. పొల్యూషన్ ఉండదు, స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లుగా తెలుస్తోంది.
అయితే ఫార్మా పరిశ్రమలపై లగచర్లలో రైతులు ఆందోళన చేయడంతో ప్రభుత్వం దీనిని పునః సమీక్షించింది. అక్కడ పెట్టేది ఫార్మావిలేజీ కాదని పారిశ్రామిక జోన్ అని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఫార్మా విలేజీల ఏర్పాటు కోసం భూసేకరణ ఉప సంహ రించుకున్నట్లు వికారాబాద్ కలెక్టర్ టిజిఐఐసీకి తెలియచేశారు. ఫార్మా విలేజీల బదులుగా మల్టీపర్పస్ ఇండస్ట్రీయల్ పార్కు కోసం తాజాగా భూసేకరణ కోసం ప్రతిపాదనలు సమర్పించింది. ఈ నేపథ్యంలోనే గతంలో ఫార్మా సిటీ విలేజీల కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌లను వెనక్కి తీసుకున్నట్లు వికారాబాద్ కలెక్టర్ పత్రికల్లో ప్రకటనలు జారీ చేశారు. తాజాగా ఇండస్ట్రీయల్ పార్కు భూసేకరణ కోసం తాండూరు సబ్ కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ నియమించారు. త్వరలో భూసేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

## గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు.బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు.
అందుకే కేటీఆర్ పదేపదే జైలుకు పోతా అంటున్నాడుకేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు.బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.
కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసునన్నాడు

# రైతన్నలకు నేడు సిఎం వరాలు

మహబూబ్‌నగర్ నవంబర్ 29 ప్రజావినికిడి,: శనివారం నాడు జరగనున్న రైతుపండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నదాతలకు వరాలు ప్రకటిస్తారని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలియజేశారు.స్వతంత్ర భారతదేశంలో ఎన్నడూ ఏ రాష్ట్రంలో పండని విధంగా వానాకాలంలో రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరా ల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పం డిందని ఇది ఇప్పటివరకు ఉన్న జీవితకాల రి కార్డు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్ప డి సంవత్సర కాలం పూర్తవుతున్న సందర్భం గా ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మూడు రోజుల రైతు పండుగ, ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం వచ్చిన ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రైతు పండుగలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యధికంగా వరి సాగు చేసి దేశంలో మొదటి స్థానం సాధించిందని అన్నారు. అందుకే రైతులు పండుగ చేసుకుంటున్నారని చెప్పారు. రైతులకు మంచి పంటలు పండాయని, ప్రభుత్వం సైతం దొడ్డు రకానికి మద్దతు ధరకు కొనుగోలు చేసి సన్న రకం వరికి మద్దతు ధరతోపాటు అదనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు.
రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొంటుందని తెలిపారు. రైతు పండుగ ఏర్పాట్లు, స్టాళ్లు చాలా అద్భుతంగా ఉన్నాయని ఇందుకు కారణం వ్యవసాయ శాఖ మంత్రి అనుభవం అని కొనియాడారు. రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతి, వ్యవసాయ పక్షపాతి అని అన్నారు. గత పాలకులు రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి 5 సంవత్సరాల్లో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేశారని, తర్వాత అరకొర రుణమాఫీ చేసి చేతులెత్తేసిందని అన్నారు. ప్రస్తుతం రూ.18 వేల కోట్లతో 21 లక్షల మంది రైతుల రుణమాఫీ చేశామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు అండగా ఉండేందుకు ఏది మంచిదో రైతులే చెప్పాలని, మీ సలహాలు, సూచనలు వినడానికే ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల అభిప్రాయం మేరకు వారికి మేలు చేసే పథకాలనే కొనసాగిస్తామని తెలిపారు. రైతుబంధు కంటే బోనస్సే బాగుందని రైతులు అంటున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. రైతులు పామాయిల్ సాగు చేయాలని, 4 సంవత్సరాలు పెట్టుబడి ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వలస జిల్లాగా పేరు పడ్డ మహబూబ్‌నగర్ జిల్లాకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చాలా ముఖ్యమైదని, దీనికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి త్వరగా పూర్తి చేయించాలని సభాముఖంగా నీటి పారుదల శాఖ మంత్రికి విజప్తి చేశారు. మార్చి లోపల కోతలు ప్రారంభిస్తేనే నూకలు తక్కువ అవుతాయని, లేకుంటే బియ్యం నూకల శాతం అధికంగా ఉంటాయని అన్నారు. అందువల్ల ఎండాకాలం పంటకు నీరు ఎప్పుడు విడుదల చేస్తారో త్వరగా నిర్ణయం తీసుకోవాలని సహచర మంత్రిని కోరారు. రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్, వనపర్తి, మక్తల్, అచ్చంపేట, నారాయణపేట, కల్వకుర్తి ఎంఎల్ఎలు జి మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, తూడి మేఘా రెడ్డి, వాకిటి శ్రీహరి, వంశీకృష్ణ, పర్ణిక రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

హైదరాబాద్, నవంబర్ 29 ప్రజావినికిడి,:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది. కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగనున్నాయి. ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్లుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్

## ఫ్యూయల్ ఇథనాల్‌కు మాత్రమే కేంద్రం అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం కేంద్రం అనుమతులను పట్టించుకోలేదని తెలిపింది. ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్‌కు గత ప్రభుత్వ కేబినెట్ అనుమతులు ఇచ్చిందని తెలిపింది. ఇండస్ట్రియల్ స్పిరిట్స్, అబ్జల్యూట్ ఆల్కహాల్‌కు కూడా నాటి కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించింది. ఫ్యూయల్ ఇథనాల్ సాకుతో కంపెనీకి అనుమతులు ఇచ్చినట్లు తెలిపింది. మినహాయింపుల కోసం కంపెనీ అడ్డదారులు తొక్కిందని వెల్లడించింది.గత ప్రభుత్వ మంత్రివర్గంలోనే పీఎంకే డిస్టిల్లేషన్స్ కంపెనీకి అనుకూలంగా అనుమతులు ఇచ్చారని తెలిపింది. కేంద్ర పర్యావరణ అనుమతి ప్రకారం స్థానిక సంస్థల ఎన్‌వోసీ తీసుకోవాలని తెలిపింది. కానీ స్థానిక సంస్థల అనుమతులు లేకుండానే కాంపౌండ్ వాల్ కూడా నిర్మించినట్లు వెల్లడించింది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అండతో పీఎంకే డిస్టిలేషన్స్ నిబంధనలు ఉల్లంఘించిందని పేర్కొంది.
2022 అక్టోబర్ 22న గత ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేసిందని తెలిపింది. 600 లక్షల లీటర్ల ఇథనాల్, ఇతర ఉత్పత్తులకు గత ప్రభుత్వం ఎన్‌వోసీ జారీ చేసినట్లు వెల్లడించింది. 2022 డిసెంబర్‌లో కేబినెట్ ఈ నిర్ణయాన్ని ర్యాటిఫై చేసిందని వెల్లడించింది. ఈ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ నుంచి మినహాయింపు పొందిందని తెలిపింది. కంపెనీ స్వీయ ధృవీకరణ ఆధారంగా మినహాయింపు ఇచ్చినట్లు వెల్లడించింది. 2023 ఫిబ్రవరి 24న కేంద్రం ఫ్యూయల్ ఇథనాల్‌కు, 2023 జూన్ 15 నాటికే నీటి కేటాయింపులకు, 2023 డిసెంబర్ 7కు ముందే టీఎస్ఐపాస్ ద్వారా అనుమతులు ఇచ్చినట్లు తెలిపింది.

# పెరిగిన చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# దీక్షా - దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు

**దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ..**





ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 29, దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు అని దీక్షా దివస్ సందర్భంగా రాజేందర్ నగర్ నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో'అంటూ 2009,నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపించి తుదిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అడుగు వేశారని అన్నారు. 2004-2009 మధ్య కాంగ్రెస్ చాలా సార్లు తెలంగాణ ఇస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని 2009,నవంబరు 29న కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ దీక్షకు దిగి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.గడిచిన 10 సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాలను అభివృద్ధి పరచుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని కానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తూ పరిపాలన పైన అవగాహన లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి,దీక్షా దివస్ ఇంచార్జ్ మాజీ హోం మంత్రి మహమూద్ అలీ,రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల యువకిశోరం కార్తీక్ రెడ్డి,కౌశిక్ రెడ్డి ఉద్యమ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# పదకొండు నెలలు గడిచినా న్యాయం జరుగలే..?



ప్రజావినికిడి, (ముషీరాబాద్):

కోర్టు ఆదేశాలకు మేము కట్టుబడి ఉన్నాం పదకొండు నెలలు గడిచినా కూడా మాకు ఇప్పటి వరకు న్యాయం జరుగ లేదని మా సమస్య పై పత్రికల్లో ప్రచురించేది పోయి మా పై విషం చిమ్ముతారా అని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బస్తీ నాయకుడు ఆనంద్ మాట్లాడుతూ, గాంధీనగర్ డివిజన్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసుల ఇల్లు కూల్చి పదకొండు నెలలు గడుస్తున్నా వారికి న్యాయం జరగడం లేదని,న్యాయస్థానం తమకు న్యాయం చేస్తుందని ఎదురు చూస్తున్నామని బస్తివాసులు అన్నారు. మా సమస్యలపై ప్రచురణ మాని ఓ దినపత్రికలో గురువారం రోజున అసత్యాలను ప్రచురించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మా బస్తీ వాసులు ముకుమ్మడిగా ఈ వార్తను ఖండిస్తున్నామని తేల్చి చెప్పారు.పేద దళిత కుటుంబాలకు చెందిన మేము న్యాయం కోసం చేస్తున్న పోరాటాన్ని వక్రీకరించి వార్తను రాయటం ఏమిటని ప్రశ్నించారు.తమ ఇల్లు కూల్చిన చోట రోడ్డు వేసే విషయంలో అధికారులను అడ్డుకుంటున్నట్లు అవాస్తవాలను ప్రచురించారని,వార్త రాసిన విలేఖరి ప్రలోభాలకు లోబడి, భాధిత దళిత కుటుంబాల ప్రమేయం లేకుండానే సొంతగా బస్తి వాసులపై ఆరోపణలు చేయడం సబబు కాదని హెచ్చరించారు.ఎక్కడ తాము అధికారులను అడ్డుకోలేదని,తమకు కోర్టు ఆదేశాలను చూపి రోడ్డు పనులు జరుపుకోవాలని కోరడంతో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు వెనుతిరిగి వెళ్లారని స్పష్టం చేశారు.ఇంకా కోర్టులో వాదనలు జరుగుతున్నాయని, కోర్టు ద్వారా తమకు న్యాయం జరిగే వరకూ పనులను నిలిపివేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు. మాకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో మాకు సహకరిస్తున్న డివిజన్ కార్పొరేటర్ బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ మీద ఆరోపణలు చేస్తూ వచ్చిన వార్తలపై సదరు విలేఖరి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇళ్లు కూల్చకముందు నుండి ఈ రోజు వరకు స్థానిక కార్పొరేటర్ తప్ప మరే ప్రజాప్రతినిధి మాకు సహాయం చేయలేదని వివరించారు.తమ ప్రమేయం లేకుండా మా దళిత బస్తి గురించి వార్తను వ్రాస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని,వార్త ప్రచురించిన విలేఖరిపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, లేదంటే మా దళిత కుటుంబాలతో కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నా లో బస్తి వాసులు ఎంబి కృష్ణ,జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు,వసంత్, తిలక్ రాజ్,ఎల్చమ్మ, అన్నపూర్ణ,పద్మావతి, ఇందు,పూజ, ఉమామహేశ్వరి, చంద్రకళ,బుచ్చమ్మ బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## రచ్చ శ్రీనివాస్



ప్రజావినికిడి, (యాదాద్రి):భువనగిరి జిల్లా : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు.ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గ్రామ గ్రామాన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తలపెత్తనున్న బైక్ ర్యాలీ సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆలేరు సాయిబాబా గుడి సమీపంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ,గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో మోసపూరిత, అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చింది.
కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించింది. మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500 జాడలేదు. రైతు భరోసా కింద రూ. 15వేలు దేవుడెరుగు. ఉన్న రూ.10వేల రైతు బంధు ఊసేలేదు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు తప్పితే కౌలు రైతులకు రూ.15 వేలు,రైతు కూలీలకు రూ.12వేలు దిక్కులేదు.రూ. 2లక్షల చొప్పున రుణమాఫీ అన్నారు. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు. చేయూత కింద వృద్ధులు, వితంతువులకు రూ. 4వేల చొప్పున పెన్షన్ అమలు కాలేదనీ రచ్చ శ్రీనివాస్ దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారింది. కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాలను ప్రజలు తిరస్కరించారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే.బిజెపి ప్రజలకు చెప్పిందే చేస్తుంది. చేసేదే చెబుతుందని అన్నారు.భారతీయ జనతా పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన,నాయకులు సందీప్,శ్రీకాంత్, కిషోర్,అమరేందర్, నరసింహ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లపు నరసింహ్మా యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో నారికేళ 18వ పడిపూజ మహోత్సవం..





ప్రజావినికిడి,(హయత్ నగర్): అయ్యప్ప స్వామి దేవాలయంలో వల్లపు నరసింహ్మా యాదవ్ గురుస్వాగామి18వ నారికేళ మహా పడి అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.కేరళ తాంత్రిక ఆచార్యన్ బ్రహ్మశ్రీ కె.ప్రదీప్ కుమార్ కుసుమ నేతృత్వంలో దివ్యకరములచే నారికేల పూజ మహోత్సవం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బ్రహ్మశ్రీ ప్రదీప్ కుమార్ కుసుమ మాట్లాడుతూ,వల్లపు నరసింహ యాదవ్ గురుస్వామి ఆహ్వానం మేరకు హయత్ నగర్ అయ్యప్ప దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి 18 వ నారికేళ పడిపూజ నిర్వహించామని.ఈ పడిపూజ కార్యక్రమంలో గురు స్వాములు,కన్న స్వాములు, గంటసాములు,కత్తి సాములు బంధుమిత్రులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు వీరి కుటుంబ సభ్యులకి ఉండాలని ఆయన కోరారు.అనంతరం వల్లపు నరసింహ్మా యాదవ్ గురుస్వామి మాట్లాడుతూ, అయ్యప్ప మాల వేసుకుని 18 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈసారి 18 వ నారికేళ పడిపూజ నిర్వహించామని ఈ పడిపూజ కార్యక్రమానికి గురు స్వాములు స్వాములకు,స్వామి మాలదారులు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వల్లపు రూప,అక్షయ, మనస్విని,అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కళ్లెం శంకర్ రెడ్డి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమమైనది మానవ జన్మ..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అద్భుత ఆధ్యాత్మిక ప్రసంగం..**

**లక్షదీపోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ ఆధ్యాత్మిక ప్రసంగం..**

**కామ క్రోధ మదమాత్సర్యాలను విడనాడాలని పిలుపు..**

**గురుబోధతోనే సూక్ష్మమార్గం గ్రహిస్తామన్న ఎమ్మెల్యే..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): ఈ సమాజంలో మనిషిలోని కామ, క్రోధ,లోభ, మోహ,మద మాత్సర్యాలనే మాలిన్యం మన మనసు నుంచి తొలగి పోయేందుకు ఆత్మపరిశీలన ఎంతగానో దోహదపడుతుందని కానీ,మన మనసులోకి తొంగి చూసుకునేందుకు మనకు సమయం ఉండదని ఇష్టం ఉండదని నిజానికి మన మనసులోని మాలిన్యాన్ని పరిశుభ్రం చేసుకోగలిగితే అంతా నిర్మలంగానూ, ప్రశాంతంగానూ ఉంటుందనీ అందుకే మనిషి మంచి జీవితానికి గురు బోధ ఎంతో అవసరమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్యాత్మికంగా బోధించారు.
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని హాజీపల్లి రోడ్డులో ఆకుల మానేయ గ్రౌండ్లో చత్రపతి శివాజీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి శుక్రవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో ఆధ్యాత్మిక పరిపక్వతతో ప్రసంగించారు. ఎమ్మెల్యే శంకర్ ప్రసంగం సభికులను ఎంతో ఆకట్టుకుంది. సభలో ఆయన ఏమన్నారంటే..? 84 లక్షల జీవరాశుల్లో మానవ జీవితం ఎంతో అత్యుత్తమమైనదని వివరించారు. కులం, మతం కన్నా గుణం గొప్పదని, నడిచే మార్గం గొప్పది కావాలని సూచించారు. పంచభూతాలతో ఏర్పడిన మానవజన్మకు భక్తి మార్గంతోనే ముక్తి లభిస్తుందని అన్నారు. కామ,క్రోధ,లోభ, మోహ, మదమాత్సర్యాలను వదిలి వేసినప్పుడే మానవ జన్మకు ముక్తి సార్థకత లభిస్తాయని అన్నారు.భగవంతుని కొలవడం ద్వారానే మానవ జన్మకు ముక్తి లభిస్తుందని స్పష్టం చేశారు.ముక్తికి సోపానం గురుబోధ అని అలాంటి గురుబోధను సూక్ష్మంగా గ్రహించాలని అన్నారు. గురువు లేని విద్య గుడ్డి విద్య అని పెద్దలు అన్నట్టు గురుపదేశాన్ని పొంది గురువు చూపిన సన్మార్గంలో ముక్తికి మార్గం



ఏర్పరచుకోవాలని ఎమ్మెల్యే శంకర్ అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రసంగం చేయడంతో సభికులు చప్పట్లు కొట్టారు.ఈ కార్యక్రమంలోనిర్వాహకులు సింగారం సరళ శ్రీనివాస్,జయ,వాణి, యాదగిరి నివాస్, అందే బాబయ్య,కృష్ణ రెడ్డి, అగ్గనూర్ బస్వ%శీ%, బాలరాజు గౌడ్,రఘు నాయక్,ఇబ్రహీం,కొమ్ము కృష,గోవర్ధన్ గౌడ్,చంద్రశేఖర్, బాలరాజు గౌడ్, సుదర్శన్,మాధవులు, మురళి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోపా ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు..

**పాల్గొననున్న గౌడ ప్రజా ప్రతినిధులు.. ఉద్యోగులు..**

**వృత్తి దారులు..రాష్ట్ర నలుమూలల గౌడ కులస్తులు..**

ప్రజావినికిడి, హైదరాబాద్:(29) హైదరాబాద్ సంజీవయ్య పార్కులో కార్తీక మాసం సందర్భంగా గోపా (గౌడ్స్ అఫీషియల్%ఌ%ప్రొఫెషనల్) ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలను ఆదివారం డిసెంబర్ 1న నిర్వ హిస్తున్నామని గోపా ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న గౌడ కులస్తులందరూ ఈ వన మహోత్సవంలో పాల్గొని ఉల్లాసంగా గడుపుతూ ఒకరి కొకరు,ఐక్యమత్యాన్ని పెంపొందించు కునేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహద పడ నుందని అన్నారు.ఈ కార్య క్రమంలో పురుషులకు మహిళలకు పిల్లలకు. ఆటపాటలు నిర్వహించి బహుమతులు అంద జేయనున్నామని ఈ వన మహోత్సవ కార్యక్రమలో రాష్ట్రనలు మూలలో ఉన్నగౌడ ప్రజా ప్రతినిధులతో పాటు,ఉద్యోగులు వృత్తి దారులు,గౌడ కులస్తులందరూ పాల్గొంటారని తెలిపారు.అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ప్రత్యేక కమిటి సభ్యులు రాష్ట్రంలోని పలువురు ప్రజా ప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు గౌడ నాయకులకు అందజేశారని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చెక్కిళ్ళ మధుసుధన్ గౌడ్, ముద్దగోని రామ్మోహన్ గౌడ్,కార్యనిర్వాహక కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తెలిపారు.ఈ కార్య క్రమానికి రాష్ట్రంలోని ప్రతి గౌడ కులస్తులు హాజరై కార్తీక వన మహోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఉదయ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఎల్లప్పుడు ఉండాలని అయ్యప్ప స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,కృష్ణమూర్తి, నాగభూషణం, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోటు ప్రసాద్ కి నివాళులు.



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సిపిఐ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కి నేడు ఖమ్మం కార్యాలయంలో వారికి సిపిఐ కుత్బుల్లాపూర్ కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర నాయకులు ఏసు రత్నం,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్ లు నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొనడం జరిగింది.

## పాలమాకుల కస్తూర్బా పాఠశాల ను సందర్శించిన సోనుసూద్..

### సిద్దూ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించిన సోనూసూద్..

- విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా - సిద్ధూ రెడ్డి..
- ప్రతి ఒక్కరు పేద విద్యార్థుల కోసం సహాయం చేయడానికి ముందుకు రావాలి..
- ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం..
- విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి..

సామాజికవేత్త సిద్దూ రెడ్డి..

- సిద్దు రెడ్డి చేసిన సేవలకు ముక్త కంఠంతో విద్యార్థుల సంతోషం..



ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 29, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని ప్రముఖ సిని నటుడు సోనుసూద్ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను సిద్దూ రెడ్డి ఆహ్వానం మేరకు నటుడు సోనూ సూద్ సందర్శించారు. కస్తూర్బా గాంధీ గురుకుల విద్యార్థులతో కలిసి ప్రముఖ నటుడు సోనూసూద్ సందడి చేశారు.ఆయన అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అలరించారు.వారితో కలిసి సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ,తన సోదరుడు సిద్ధూ రెడ్డి పేద ప్రజల కోసం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం చాలా గర్వంగా ఉందని చెప్పారు.ప్రతి ఒక్కరు సిద్ధూ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని పాఠశాలల అభివృద్ధి కోసం సొసైటీలోని వ్యక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తను పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అని, కాకపోతే తెలుగు ప్రజలు నా కుటుంబ సభ్యులు అని కొనియాడారు.సిద్ధూ రెడ్డి చేస్తున్న సేవలకు గాను సిద్దు రెడ్డిని సోనూసూద్ అభినందించారు. పాలమాకుల మోడల్ స్కూల్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని సోనూసూద్ తెలిపారు.ఈ సందర్భంగా సిద్ధూ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.నేను పాఠశాల నాన విధాలుగా అభివృద్ధి చేశానని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ప్రతి ఒక్కరు ఏదో విధంగా సమాజంలో బాధ్యత విధంగా సమాజ సేవ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని సిద్దు రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలుతదితరులు పాల్గొన్నారు.





## పాలమాకులో ఏకంగా వైన్స్ షాప్ గోడకే కన్నం..

### - వైన్స్ షాప్ గోడకు దొంగలు కన్నం పెట్టి మద్యం బాటిళ్లు చోరీ

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపిన సి.ఐ నరేందర్ రెడ్డి..**

ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 29,: రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం పాలమాకుల గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ షాప్ లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. వైన్స్ షాప్ గోడకు తెల్లవారుజామున దొంగలు కన్నం పెట్టి మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లారు. శంషాబాద్ రూరల్ సి ఐ కే.నరేందర్ రెడ్డి తెలిపిన వివరాలు గత 2 నెలల నుండి ఎస్ వి పి శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ షాప్ నందు కౌంటర్ లో పని చేస్తున్నాడు.ఈ నెల 28 న రాత్రి 10:00 గంటల సమయంలో వైన్స్ షాప్ షట్టర్ మూసి తాళం వేసి ఇంటికి వెళ్ళిడు మరలా తిరిగి 29 న ఉదయం అందజ 06:00 గంటల సమయంలో వైన్స్ నందు స్వీపర్ గా పని చేస్తున్న సావిత్రి వైన్స్ వద్దకు వచ్చి చూసే సరికి వైన్స్ వెనక బాగాన గోడకు రంధ్రం చేసి ఉండి మందు బాటిల్లు



కొన్ని పడి వున్నాయని పిర్యాదుదారుడి కి ఫోన్ చేసి తెలపాగా, వెంటనే పిర్యాదుదారుడు వెంటనే అక్కడికి వచ్చి చూసేసరికి నిజంగానే వైన్స్ షాప్ యొక్క వెనక వైపు గోడకు రంధ్రం పడి అక్కడ మందు బాటిల్లు పడి వున్నాయని వెంటనే ఈ విషయాన్ని పిర్యాదుదారుడు వైన్స్ యజమాని అగు విట్టలయ్య కు చెప్పి వైన్స్ లోపలికి వెళ్ళి చూడగా మార్ఫిస్ బ్లూ ఫుల్ బాటిల్ -01,రాయల్ స్టాంగ్ 1 లిటర్ బాటిల్స్ -04,8 పీఎం



ఫుల్ బాటిల్ -01 కనిపించలేవు. దాదాపు వాటి విలువ రూ. 6840/ వుంటుంది.ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో వైన్స్ వెనక బాగాన గోడకు రంధ్రం పెట్టి మందు బాటిల్లను దొంగిలంచడం జారిగింది.ఈ విషయం పై పిర్యాదుదారుడు పి.ఎస్ కి వచ్చి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

## కూన శ్రీశైలంగౌడ్ కు పలు ఆహ్వానాలు.. వినతులు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు,సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు.ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## ఓపెన్ జీమ్ ప్రారంభించిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..





ప్రజావినికిడి,(నాగోల్):శుక్రవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సహాభవన టౌన్ షిప్ సి బ్లాక్ లో నూతన ఓపెన్ జీమ్ ప్రారంభోత్సవ కార్యమనికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అనంతరం వారికి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, దైనందిన జీవితంలో శారీరకంగా, మానసికంగా చురుగ్గా ఉండేందుకు ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరి అన్నారు.ప్రతి ఒక్కరికి వ్యాయాయం చేస్తే వచ్చే ప్రయోజనాలు వివరించారు.అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం కార్పొరేటర్ కాలనీ వాసులతో కలిసి వ్యాయామం చేశారు.మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కసరత్తులు చేయాలని కార్పొరేటర్ సూచించారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సి బ్లాక్ప్రెసిడెంట్ శ్రీనివాస రావు,నల్ల మునిందర్, చంద్ర శేఖర్,శ్రీనివాస్ రావు,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,రాజశేఖర్,విక్రమ్ రెడ్డి,సరోజీ,నరేష్,నాగరాజు, అజయ్,రాకేష్,నవీన్,సాయి కిరణ్,ప్రవీణ్,సాయి కిషోర్,చంద్రశేఖర్, సోమ రెడ్డి,రాజు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సమాజా వికాసానికి విద్య మూలం..

**- రాష్టానికి మన జిల్లా విద్యారంగం మార్గదర్శకం కావాలి..**

**- 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ను ప్రారంభించిన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ పి.మహేందర్ రెడ్డి..**

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**

ప్రజావినికిడి (రాజేంద్రనగర్): నవంబర్ 29: సమాజా వికాసానికి విద్య మూలం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ పి మహేందర్ రెడ్డి అన్నారు.52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రాజెక్టుల పోటీ 2024-25 12వ ఇన్స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శన 2023 -24 ఒయాసి స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ నరుకుడా రోడ్డు శంషాబాద్ నందు ఉత్సాహంగా ప్రారంభమైంది. రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సౌజన్యం రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ఈ బాలల వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం ఉదయం ప్రభుత్వ చీఫ్ పి మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజా వికాసానికి విద్య మూలమని రాష్టానికి మన జిల్లా విద్యారంగం మార్గదర్శకం కావాలన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు టీ.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ఇటువంటి విజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులు ఎదగడానికి చక్కగా ఉపయోగపడతాయని మేధాస్కో పదును పెడితే కృషితో విజయం తప్పక సాధించవచ్చు అన్నారు.మరొక ముఖ్యఅతిథి శాస్త్రం నుండి సభ్యులు ఏబీఎన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఆలోచన శక్తి



పెంపొందించడం ఉపాధ్యాయ కృషి అనలేనిదని ఉపాధ్యాయులు సృజనాతో కల్పిస్తే విద్యార్థులు మేధాసు కనిపించస్తుందని అన్నారు.జిల్లా పాలనాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ,సైన్స్ అంటేనే తెలుసుకోవడం విద్యార్థులు అందరూ ఎటువంటి విశ్లేషణ ఆత్మక ఆలోచన బాల్యం నుండి అలవాటు చేసుకోవాలని శాస్త్రవేత్తలు కావాలని ఆయన సూచించారు. శంషాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులు ఎదగడానికి ఎంత ఉపయోగపడతాయని మెదడు పదును పెడితే కృషి విజయం తప్పక సాధించడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నరేందర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలాగే కౌన్సిలర్ పిల్లనగ్రావిల సంజయ్ యాదవ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి,శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, దూడల వెంకటేష్,బొబ్బిలి శేఖర్ మైలారం సులోచన,బాత్కు నరసింహ,సురేందర్, ఉమామహేష్,శ్రీధర్ యాదవ్,సిద్ధులు, పెద్దగండు శ్రీధర్, నర్సింగ్ రావు,రుక్మా రాజ్,సతీష్,మాహెూర్ యాదవ్ ప్రశాంత్, శంషాబాద్ మున్సిపల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలిసిన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్..



ప్రజావినికిడి,(రంగా రెడ్డి):
టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ శుక్రవారం రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలవడం జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గ సమస్యలను వివరించడం జరిగింది. వివిధ కాలనీలలో రోడ్లు,డ్రైనేజీలతో పాటు, పాఠశాలలలోనూ మౌలిక సదుపాయాల కల్పనకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ (ఎస్ డి ఎఫ్) విడుదల చేసి అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా కోరడం జరిగింది. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి నిధులను విడుదల చేస్తానని పేర్కొనడం జరిగింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613


# కేసిఆర్ వ్యక్తి కాదు.. ఒక చరిత్ర..

## గండిమైసమ్మ లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా దీక్షా దివాస్ కార్యక్రమం..

**చరిత్రను చెరపాలని చూడడం మూర్ఖత్వం అవుతుంది :దీక్షా దివాస్ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్..**

**తెలంగాణలో నివసించే ఏ రాష్ట్ర ప్రజలైనా మా వాళ్లే అని ప్రాంతాలకుతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసిఆర్ దే.. ఎమ్మెల్యే కేపి.వివేకానంద్..**

**గండిమైసమ్మ లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా దీక్షా దివాస్ కార్యక్రమం... భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు.. మాజీ ప్రజా ప్రతినిధులు.. నాయకులు.. కార్యకర్తలు..**





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సమైక్య ప్రభుత్వాల పాలనలో అడుగడుగునా వివక్షతకు గురైన ప్రాంతం తెలంగాణ స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ దశ,దిశను మార్చేందుకు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజు నవంబర్ 29,2009 ను స్మరించుకుంటూ నిర్వహించే కార్యక్రమం దీక్షా దివాస్.దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమానికి దీక్షా దివాస్ కార్యక్రమ ఇంచార్జ్, ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ తో పాటుగా బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కేపి.వివేకానంద్, మల్లారెడ్డి,మాధవరం కృష్ణారావు,మర్రి రాజశేఖర్ రెడ్డి,ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దీక్షా దివాస్ ప్రారంభ సూచికగా తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపానికి పూలను వేస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జాతిపిత అయిన కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్వామి గౌడ్ మాట్లాడుతూ,60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి చెందుతుందని భావించిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ "తెలంగాణ వచ్చుడో... కేసిఆర్ సచ్చుడో" అనే నినాదంతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజే ఈ దీక్షా దివాస్ అని అన్నారు.గత 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షకు గురై ధ్వంసమైన తెలంగాణ ప్రాంతాన్ని కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించడమే కాక, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలోనే దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కేసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు భయపడిన నాటి యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేస్తూ అప్పటి హెూం శాఖ మంత్రి చిదంబరం ద్వారా అర్ధరాత్రి ప్రకటన చేయించారు.ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ పాలకులు మాత్రం తెలంగాణ చరిత్రలో కేసిఆర్ ని తెలంగాణ ప్రజలు మర్చిపోయే విధంగా అభివృద్ధి చేస్తామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కేసిఆర్ ఒక వ్యక్తి కాదు ఒక చరిత్ర..తమ పాలనతో వ్యక్తిని మరిపించవచ్చు కానీ, చరిత్రను మర్చిపోయేలా చేస్తాం అనడం మూర?త్వమే అవుతుంది.అనంతరం ఎమ్మెల్యే కేపి.వివేకానంద్ మాట్లాడుతూ,సమైక్య పాలకుల చేతిలో అడుగున వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, తెలంగాణ దార్శనికుడు కేసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని దేశ తలసరి ఆదాయంతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా మా వాళ్లేనంటూ సంక్షేమం,అభివృద్ధిలో కుల,మత, ప్రాంతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలలో జలసిరులు నింపి సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అభివృద్ధిలో దేశంలోనే అగ్రపదాన నిలిచిన హైదరాబాద్ నగరాన్ని అండర్ పాసులు,ఫ్లై ఓవర్ లు,మెట్రో విస్తరణతో మరింత అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ మార్గదర్శకత్వం లోని టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలలో వారు చేసిన అభివృద్ధి శూన్యమని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చిన పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలిచే పరిస్థితి లేదని,ఎన్నికలు ఎప్పుడైనా బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు తమ మద్దతును తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంతో కొట్లాడి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు కాలనీలలో ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల వద్దకు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.కాబట్టి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించి రానున్న జిహెచ్ఎంసి,స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా మరో మారు రెపరెపలాడే విధంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మేయర్లు,మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు,మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలుఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో శ్రీలక్ష్మి ప్లైవుడ్ హార్డ్ వేర్ ప్రారంభోత్సవం.






ప్రజావినికిడి,(హయత్ నగర్): హయత్ నగర్ డివిజన్ వినాయక నగర్ కాలనీ సాయిబాబా టెంపుల్ ఎదురుగా శ్రీలక్ష్మి ప్లైవుడ్ హార్డ్వేర్ ఘనంగా ప్రారంభోత్సవం. నిర్వాహకులు నారు లక్ష్మీ మాధవరెడ్డి మాట్లాడుతూ,కొత్త ఇంటి నిర్మాణాలకు అవసరమైన ఇంటీరియల్ మెటీరియల్ హార్డ్వేర్ ప్లైవుడ్ క్వాలిటీ బ్రాండ్ మెటీరియల్ గోద్రెజ్. ఫెవికాల్ జీవంజర్ నిమ్మి హెట్టిచ్అన్ని రకాల క్వాలిటీకి సంబంధించిన హార్డ్ వేర్ ప్లైవుడ్ ఇంటరియర్స్ సీలింగ్ వర్క్ మా దగ్గర ఉంటాయని నారు లక్ష్మీ మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో. బసిరెడ్డి,పాండురంగారెడ్డి,బంధుమిత్రులు ప్లైవుడ్ హార్డ్ వేర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ.6000కు పెంచి, కొత్త పెన్షన్ మంజూరు చేయాలి...

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జిల్లా అధ్యక్షులు అశాన్న భుజంగరేడ్డి వినతిపత్రం అందజేత..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.6000కు పెంచి వెంటనే అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న కొత్త పెన్షన్ను మంజూరు చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తరపున ఎన్ భుజంగారెడ్డి ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీర్లపల్లి శంకర్ ను కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. ఇందులో సారాంశం ఏమిటంటే..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని ఎన్పిఆం ఆధ్వర్యంలో నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి 12 నెలలు గడుస్తుంది.పెన్షన్స్ పెంపు కోసం 44,49,767 మంది లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. కొత్త దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటికి పెన్షన్ మంజూరు కాలేదు. 2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17ను విడుదల చేసింది. దీన్ని వెంటనే రద్దు చేయాలి. 2015కంటే ముందు సదరం సర్టిఫికెట్ పొందిన వారి ఆన్లైన్లో ప్రింట్ తీసుకునే అవకాశం లేదు. 2016 కంటే ముందు ఇచ్చిన సదరం సర్టిఫికెట్స్ లను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాల్సి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిండాలి.ప్రతి నెల 5వ తేదీలోపు పెన్షన్స్ పంపిణి చేసే విదంగా చర్యలు తీసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లలో వికలాంగులకు 5శాతం కేటాయించే విదంగా చర్యలు తీసుకోవాలి. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలావెన్స్ కోసం లబ్దిదారుల గుర్తింపు పక్రియను వెంటనే పూర్తి చేయాలి.పైన పేర్కొన్న అంశాలను తక్షణమే పరిష్కారం చేసే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్ జిల్లా నాయకురాలు వేముల కుసుమ షాద్నగర్ డివిజన్ కార్యదర్శి అబ్బే సంతోష కోమటి సభ్యులు గౌసియ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్..

**దీక్ష దివస్ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.. అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు..**

**కెసిఆర్,తెలుగు తల్లి,అమరవీరుల చిత్రపటాలకు పాలాభిషేకం..**





ప్రజావినికిడి,(వికారాబాద్):
రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు అన్ని జిల్లాల ముఖ్య కార్యాలయాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తుండగా, వికారాబాద్ జిల్లాలో కూడా జిల్లా కార్యాలయంలో పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇన్చార్జిగా వ్యవహరించగా దీక్ష దివస్ కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఉద్యమకారులతో కలిసి అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించడం జరిగింది.దీక్ష దివస్ కి సంబందించి కేసిఆర్ ఉద్యమ చరిత్ర తెలంగాణా సాధనకి సంబందించిన వీడియో అందరూ నాయకులు కార్యకర్తలతో కలిసి వీక్షించడం జరిగింది. అలాగే కేసిఆర్, తెలుగు తల్లి, అమరవీరుల చిత్ర పటాలకి పాలబి షేకం చేయడం,ఉద్యమ కాలం నాటి చరిత్ర, కేసిఆర్ గొప్పతనం,ఉద్యమ కారుల గొప్ప తనం గురుంచి మాట్లాడుకోవడం తో పాటు ఉద్దేశం లో పార్టీకి వెన్నుదన్నుగా ఉండి పార్టీని ముందుకు నడిపించిన ఉద్యమకారులకి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా దీక్ష దివస్ ఇంచార్జి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్,పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, వికారాబాద్,కొడంగల్, తాండూర్,పరిగి నియోజకవర్గాల మాజీ జడ్పి టిసిలు,మాజీ ఎంపిపిలు,పిఎసిఎస్ చైర్మన్లు,సింగిల్ విండో డైరెక్టర్స్,మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు,ఉద్యమ కారులు మరియు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల గ్రామంలో సోనూసూద్ సందడి

**కస్తూర్బా గురుకుల పాఠశాల సందర్శన**

**విద్యార్థులకు ల్యాప్ టాప్ లు అందిస్తానని హామీ**

**పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపు**



పంజాబ్ లో పుట్టిపెరిగినా కూడా తెలంగాణ ప్రజలను తన కుటుంబ సభ్యులలాగా భావిస్తానని ప్రముఖ నటుడు సోనూసూద్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని పాలమాకుల గ్రామంలో శుక్రవారం నాడు సందడి చేశారు. గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ, సెల్ఫీలు దిగుతూ పాఠశాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. తాను పంజాబ్ కు చెందిన వాడినే అయినా తెలుగు ప్రజలు కూడా తన కుటుంబ సభ్యులేనని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలను తన సొంత నిధులతో అభివృద్ధి చేసిన సిద్ధా రెడ్డిని సోనూసూద్ అభినందించారు. సిద్ధారెడ్డి తన సోదరుడిలాంటి వాడని, స్కూలును అభివృద్ధి చేయడం గర్వంగా ఉందని అన్నారు. సిద్ధా రెడ్డిని ఆదర్శంగా తీసుకుని పాఠశాలల అభివృద్ధి కోసం సొసైటీలోని వ్యక్తులు ముందుకు రావాలని సోనూసూద్ పిలుపునిచ్చారు. పాలమాకుల మోడల్ స్కూల్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని సోనూసూద్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# రెడీ ఫర్ యాక్షన్

## మోక్షజ్ఞ నయా లుక్...

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞను గ్రాండ్‌గా లాంచ్ చేస్తున్నాడని తెలిసిందే. అంటూ ఇప్పటికే మోక్షజ్ఞ జీన్స్ అండ్ బ్లాక్ హుడీ వేసుకొని సూపర్ చామింగ్ లుక్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ప్రీ లుక్ షేర్ చేయగా.. మోక్షజ్ఞను ప్రశాంత్ వర్మ ఎలా చూపించబోతున్నాడో హింట్ ఇచ్చేస్తూ.. రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత మరో క్రేజీ లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. థిక్ హెయిర్ గెటప్‌లో మ్యాచింగ్ మీసం, గడ్డంతో సూపర్ కూల్‌గా కనిపిస్తూ యాక్షన్‌కు రెడీ అంటూ చెప్పకనే చెబుతున్నాడు మోక్షజ్ఞ. ఈ స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తూ అభిమానులు, నందమూరి ఫాలోవర్లలో సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో రాబోతున్న ఈ సినిమాలో..డైరెక్టర్ ఇంతకీ మోక్షజ్ఞ కోసం ఎలాంటి సీన్లు రెడీ చేశాడు.. సిల్వర్ స్క్రీన్‌పై ఈ అప్‌కమింగ్ యాక్టర్‌తో ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మైథలాజికల్ కాన్సెప్ట్‌తో సినిమా రాబోతుందని వార్తలు వస్తుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నట్టు సమాచారం. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారట.

# తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కీర్తిసురేష్



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామి వారి సేవలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న నటికి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. కీర్తి త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్నారంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో ఆమె స్వామివారిని దర్శించుకోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. వచ్చే నెల వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. అయితే, తమ మధ్య ఉన్న రిలేషన్ షిప్ గురించి ఓపెన్ అయిన కీర్తి సురేశ్..



# బిజీగా మారిన త్రిష సినీమాల మీద సినీమాలు

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్. ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.

# ఆ రోజు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా : నాగ చైతన్య



అక్కినేని నాగ చైతన్య, శోభిత ధూళిపాళ వివాహ వేడుక డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోలో వైభవంగా జరగబోతుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని ఏయన్నార్ విగ్రహం ఎదురుగా వీరి వివాహం జరగబోతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మంగళ స్థానాల కార్యక్రమం కూడా పూర్తి అయింది. పెళ్లి తంతు ప్రారంభంకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా బయటకు వచ్చేశాయి. అక్కినేని ఫ్యామిలీ మెంబర్స్‌తో పాటు శోభిత కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఇప్పటికే అన్నపూర్ణ స్టూడియోస్‌కి చేరుకోవడం జరిగిందని సమాచారం అందుతోంది. ఇటీవల నాగ చైతన్య జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లి విషయమై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అన్నపూర్ణ స్టూడియోలో, తాత ఏయన్నార్ విగ్రహం ఎదురుగా జరగబోతున్న పెళ్లి కావడంతో చాలా నెర్వస్‌గా ఉంది. పెళ్లి రోజు కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. అన్ని ఆచారాలతో జరగబోతున్న పెళ్లితో శోభితతో కొత్త జీవితం మొదలు పెట్టబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందని నాగ చైతన్య పేర్కొన్నారు. శోభితతో తాను చాలా డీప్‌గా కనెక్ట్ అయ్యాను. ఆమె నన్ను అన్ని విధాలుగా అర్థం చేసుకుంటుంది. మా ప్రయాణం అద్భుతంగా ఉండబోతుంది అనే నమ్మకం ఉందని చెప్పుకొచ్చాడు. సమంత నుంచి విడాకులు తీసుకున్న తర్వాత కొన్నాళ్ల పాటు సింగిల్‌గానే జీవితాన్ని సాగించిన నాగ చైతన్య జీవితంలో శోభిత ఏ సమయంలో తారస పడిందో కానీ ఇద్దరు ప్రేమలో పడ్డారు. గత రెండు సంవత్సరాలుగా వీరి ప్రేమకు సంబంధించిన వార్తలు వస్తూనే ఉన్నాయి. ఎట్టకేలకు వారి ప్రేమ విషయాన్ని స్వయంగా అక్కినేని ఫ్యామిలీ నిర్ధారిస్తూ పెళ్లి చేస్తున్నాం అంటూ అధికారికంగా ప్రకటించడం జరిగింది. పెళ్లి విషయాన్ని ప్రకటించిన కొన్ని రోజుల్లోనే వివాహ నిశ్చితార్థం సైతం జరిగింది. పెళ్లి ముహూర్తం కోసం అక్కినేని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నాగ చైతన్య సినిమాల విషయానికి వస్తే చందు మొండేటి దర్శకత్వంలో తండేల్ సినిమాను చేస్తున్నాడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించడం వల్ల అంచనాలు భారీగా పెరిగాయి. ఇటీవలే విడుదల అయిన బుజ్జితల్లి పాటకి మంచి రెస్పాన్స్ దక్కింది. సంక్రాంతికి రావాలి అనుకున్న ఈ సినిమాను ఫిబ్రవరిలో విడుదల చేయాలని నిర్ణయించారు. సంక్రాంతి పోటీకి వద్దు అనే ఉద్దేశ్యంతో తదుపరి నెలలో విడుదల చేయబోతున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులు ఈ సినిమా మెచ్చే విధంగా ఉంటుంది.

# పుష్ప-2 నుంచి పీలింగ్స్ సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్, పాన్ ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంచైజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ మరోసారి టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో వరుస అప్‌డేట్‌లను ఇస్తుంది చిత్రబృందం. ఈ మూవీ నుంచి ఇప్పటికే ట్రైలర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మరో సాంగ్‌ను అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి పీలింగ్స్ అనే పాట ప్రోమోను పుష్ప టీమ్ తాజాగా విడుదల చేసింది. కొచ్చిలో జరిగిన మూవీ ఈవెంట్‌లో అల్లు అర్జున్ ఈ పాట గురించి అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ప్రోమోను వదిలారు. ఈ పాటలోని పల్లవి లిరిక్స్‌కు సంబంధించి అన్ని భాషల్లోనూ మలయాళంలోనే ఉండనున్నాయి. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ ప్రోమోను మీరు చూసేయండి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613